విడి ప్రతిక ౧ అణా

# గోలకొండపత్రిక

GOLKONDA PATRIKA

సం॥ చందా ౬ రూ. (౧౩౨౧) Thursday 29—8—1935 అర్ధ సం॥ చందా ౩ రూ.

సంపుటము ౧౦. | తూపుబజారు, హైదాబాదు - దక్కన్. | Vol. 10

సంచిక ౩౨. | శా. శ. ౧౮౫౭ శ్రీ యువ సం॥ భాద్రపద శు. ౧ గురువారము ౨౭ మొహరమ్ ౧౩౪౪ ఫ. | No. 32.

# సికింద్రాబాదువార్తలు

## సికింద్రాబాదు గలాటా పరిస్థితులు

అధికారులకు వశమగుట

సైనలు తీరాళాదుగా నుంచబడినవా?

సికింద్రాబాదులో గలాటాను గురించి లోకులు పలువురు పలురీతుల చెప్పుకొనుచుండుటవలన తెలియని అపోహాలకు తావు కలుగకుండుట నిశ్చయము. కొట్టి జొత్తిగాదివిషయమైన వార్తల నీయుకుండుటవలన వివిధ అనుమానములకు తావిచ్చుట యగునను భయముతో మేము కొన్ని ముఖ్యపత్రికలవార్తలనువార్తలను యిట ప్రకటించుచున్నాము. లేనిపోని గాలి వార్తలను విని ప్రజలు మోసపోయి ఆనవసర ఆందోళన చెందకుందురని నమ్ముచున్నాము. మావార్తయిదిగాక ప్రకటించబడెను

టైమ్సుఆఫ్ యిండియా పత్రిక నుండి యీ క్రింది విషయములు గ్రహింపబడినవి:-

౨౪ ఆగస్టు ౧౯౩౫ శనివారము

పుట్టుక

నేడు శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవ సందర్భమున సికింద్రాబాదులో రథోత్సవము చేయబడెను. సికింద్రాబాదు మసీదు అన్నిటిలో జామ్మామసీదు చాల పెద్దది. రథోత్సవము ఆ మసీదునకు సమీపమున ముసల్మానులచే ఆపబడెను. ఇది అక్కడి హిందూ ముసల్మానుల మధ్య మనస్తాపములకు కారణమై నేటి రాత్రి తన్నులిటమునైన దృశ్యము పట్టణములో కానవచ్చెను. తెలిపినంత వరకు చూడగా రథోత్సవము అనాదుచెదుమాల్లి స్వామి దేవాలయము నుండి బయలుదేరి సాయంకాలము ౪గం. లకు పైజెప్పిన మసీదువద్దకు వచ్చెను. అప్పుడు అక్కడనుండి "జేమ్సుస్ట్రీటు" అను వీధికి పోవుమార్గమున సరిగా అడ్డముగా కొలదిమంది ముసల్మానులు నిలుచుండి రథోత్సవము ముందుకు సాగకుండ ఆటంకపరచిరి.

ముసల్మానుల వాద మేమనగా, సాధారణముగా యిదివరకెన్నడు గాని హిందువులు ఆ రోడ్డుపై రథోత్సవమును తీయలేదు, కావున యిప్పుడు క్రొత్తగా అట్లు రథోత్సవము తీయరాదు.

హిందువులు అవి అంతయు ఉపయోగించునట్టి రాజవీధియనియు, కొట్టి తాము అవీధిన రథోత్సవము తీయుటకు తమకు అన్ని విధముల హక్కు గలదనియు చెప్పిరి.

ఇట్లు ఒకరివాదమును ఒకరు అంగీకరించరైరి. ఇంతలో వేలకొలదిమంది జనులు గుమిగూడి రోడ్డుపై చాల దూరము ఆక్రమించిరి. మనస్సు ఉద్రేకపూరితము లయ్యెను.

### రౌడీల అరెస్టు

పోలీసులు ఉభయపక్షముల నాయకులను పిలిచి సమాధాన పడజేసిరి.

ఇంతలో జనులగుంపు విస్తరించుచు జేమ్సుస్ట్రీటునంతయు ఆక్రమించుకొని యింకను యెక్కువయ్యెను. అప్పుడు యెప్పుడేమి కాంక్షింగము కలుగునో యని నిమిషనిమిషమునకు భయముగ నుండుటచే పోలీసు రిజర్వులు తక్షణమే అచటికి పంపబడిరి.

తగవుపడు యిరుపక్షములవారును వీగింపుచే నీకొనుటచే పరిస్థితులు విషమించెను. కాని పోలీసులు రౌడీలను సక్రమముగా అరెస్టుచేసి గుంపును తమవశమునుండి తప్పనీయలేదు.

అప్పుడు సికింద్రాబాదు మేజస్ట్రేటుగారు వివాదస్థలమునకువచ్చి ఉభయపక్ష నాయకుల సలహాలను విచారించిన తర్వాత రథమును మసీదువెనుకనుండిన ఒక చిన్నగొందిలోగుండా తీసికొనిపోవుటకు ఆజ్ఞ నిచ్చిరి.

కాని హిందువులు యిట్లుచేయుటకు యిష్టపడక రథమును అక్కడనే వదలి పోయిరి.

అంతట మేజస్ట్రేటుగారు అరథము నలుగురు రోడ్డుమీద అడ్డముగా పడియుండుట యుక్తము కాదనితలచి పోలీసులకే ఆ రథమును మసీదువెనుకనున్న ఒకగొందిలోనికి యీడ్చుకొనిపోవలసినదని ఆజ్ఞయిచ్చిరి. పోలీసులు వారియాజ్ఞప్రకారముగా మేజస్ట్రేటుగారు స్వయముగా రథమునెన్నడుచుచు తామిచ్చిన ఆజ్ఞను అమలుపరచిరి.

పోలీసులపై కొన్నియిటుకరాళ్ళు పడెను. అయినను వారు నెమ్మదిగా రథములాగికొనిపోయి ఆగ్రహారశివరను దేవాలయమున చేర్చిరి.

జనులగుంపులు మరికొంతసేపు వివాదస్థలమునందేయుండి తర్వాత యిండ్లకు తిరిగిపోయిరి. ఇట్లు మేజస్ట్రేటుగారును, పోలీసులును చాల చాకచక్యముతో తమ విధి నిర్వహించిరి.

### సాయంకాలము తర్వాత సైన్యము గరత్ అక్కడ

సాయంకాలము చీకటిపడిన తర్వాత వివాదప్రాంతములో అక్కడక్కడ కొద్దిగా కొట్లాటలు జరిగినవి. కొందరిపై రాళ్లు విసరబడినవి. అందువలన రాత్రి ౯ గం॥ల వేళ క్రిమినలు ప్రొసీజరుకోడునను సరించి సైన్యము గరత్ అమలు పరచబడుటకు ఆజ్ఞ చేయబడెను. రాళ్లదెబ్బలచే 25 మందికి గాయములు తగిలినవి. ఆట్టివారిలో డిప్యూటీపోలీసు సూపరింటెండెంటు అగు ఒజానిగారు గలరు. వీరు వివాదప్రాంతములో పోవుచుండగా వారిపై ఒకరాయి పడెను. పరిస్థితులు ఆందోళన కలిగించుటట్లైవె యుండెను. మిస్టర్ సుకంజీ, ప్రెసిడెంటు ఒహాదరుగారు వివాదప్రాంతములో నుండిరి.

నిజముగా నేటిరాత్రి గొప్పదొమ్మి జరుగవలసియుండెడిది. కాని రాయ్‌బహదర్ శ్రీకిషన్ ములాని, రావుబహదర్ వేంకటపాల్ ఏ. జె. వీరాస్వామి, రామచంద్ర నాయక్ మొదలగు సికింద్రాబాదు హిందూనాయకులును ముసల్మాను నాయకులును అట్టిదేదియు జరుగకుండ పలువురను సమాధానపరచుచు నేటికి పరిస్థితులను కాపాడిరి.

౨౫ ఆగస్టు ౧౯౩౫ శనివారము

దీనికి ముందురోజు రాత్రి జరిగినదానివలన సికింద్రాబాదు పట్టణములోని హిందూముసల్మానుల భావములు విషమస్థితిలోనే యుండెను. అందువలన హిందువులు తమ అసంతృప్తిని ప్రకటించుటకై ఈరోజు సంపూర్ణమైన హర్తాలు చేసిరి. ఈరోజు సాయంకాలము లాలా దేవాలయములో ౧౨౦౦ మంది హిందువులు సమావేశమై సభచేసిరి. వకీళ్లలో ప్రసిద్ధిచెందిన వారగు శాస్త్రాచారిగారు అధ్యక్షతవహించిరి.

సికింద్రాబాదు కంటోన్మెంటు బోర్డులో హిందువులపక్షమున ప్రతినిధిగా నెన్నుకొనబడిన సభ్యుడగు దండుపెంటయ్యగారు యీ క్రిందితీర్మానములను ప్రతిపాదించిరి:—

"ఈసికింద్రాబాదు హిందూజాతియొక్క సభాసభ యిందుమూలముగ తెలియపరచుట యేమనగా—రాంపని శాసన క్రమమును కాపాడుటకు సమయముగ సంగ్రామ సైన ఉద్రేకింపులకొరకును, యిక ఉత్సవములకొరకును అందరును వాడుకొనవలసిన రాజవీధులను యెంతవరకుకుపయోగించుకొనవచ్చునదని స్పష్టముగా నిర్ణయించుకొనుట చాలఅవసరము. అట్టి నిర్ణయము చేయబడినతర్వాత, అనిర్ణయమును అమలుజరుపుటకు, తత్సంబంధమైన అధికారముగల అధికారియెవరుగాని శాసనప్రకారము దైకొనవలసిన చర్యలకు దైకొనవలెను.

"గోకులాష్టమి ఉత్సవసందర్భమున శ్రీరామ దేవాలయపు రథోత్సవము వడ్డుకొడ్డుపై ఆటంకపరుపబడుటలను, దేవుని విగ్రహమునకు పైనల గోకించబడి అందము పనుయీ సభవారి వ్యవహారములందుగలమతభావములకు చాల నొప్పి కలిగించబడినదినది. అసంతోషమునుయీ సభవారు రికార్డుచేయుచున్నారు. ఆ విషయమై సంపూర్ణమైనవిచారణ చేయవలసినదని యీసభవారు ప్రభుత్వమువారిని వినయవిధేయతలతో ప్రార్థించుచున్నారు. పోలీసువారు రథమును లాగినవిధము యీసభవారికి చాలసంతోషకరముగానున్నది."

రామచంద్రనాయకుగారు ఉపన్యసించుచు హిందువులను శాంతముగను, ప్రభుత్వమువారికి విధేయులుగనుండుటను హెచ్చరించిరి. ప్రభుత్వమువారికి సభావిషయములను విన్నవించుకొనుటకు ఒకచిన్న ఉపసంఘము సభవారిచే యేర్పరుచబడెను. సభముగిసినతర్వాత ౧౨౦౦ మంది హిందువులు చప్పట్లుకొట్టుకొనుచు పోయిరి. వారొక కలపసామాను దుకాణమువద్ద పోలీసులచే వెనుకమరలుపబడిరి. పోలీసులు యెట్టి పరిస్థితులురానున్నను సిద్ధమై జాగ్రత్తగా నుండిరి.

జామ్మామసీదుకు పోవు పెద్దవీధులను, గొందులుబాటలును లాఠీలను ధరించియున్న పోలీసులచే కాపాడబడుచుండెను. ఒకవయస్సుగల ముసల్మానని యెవరుకొట్టిరో యేమో గాని, అతని శరీరము నుండి నెత్తురు కారుచుండెను. అతనిని ట్రూప్ పోలీసుస్టేషనుకు తీసికొనిపోయిరి. జామ్మామసీదు సమీపమునకుండు గొప్పవీధులలో జనులేకరును లేకుండిరి. చాలమంది జనులు యేమిరానున్నదో తెలియదని భయపడుచు ప్రాణముల నరచేతిలో పెట్టుకొని తలుపులను బంధించుకొని యిండ్లలో మూలమూలల నక్కుచుండిరి. వివిధస్థలములనుండి ముసల్మానులువచ్చి మసీదులో చేరిరి. ఈరాత్రి హిందువులు మరియొక ఉత్సవమును తీయదలచిరి. కాని అధికారులు దానికి అనుమతియీయరైరి.

( ౧౦ వ పేజి చూడుడు )

# జైల్లో

## దొరల యిండ్లలో వివాహములు

సు॥ ప్రతాపరెడ్డి గారు బి. ఏ. బి. ఎల్.

ఇటు పూర్వాచారము వదలుకోరు. ఇటు నవ్యవచ్చిన ఆచారము వదలుకోరు. ఇటు నవీనాచారము స్వీకరించరు. బ్రాహ్మలు లేనిది పెండ్లికాదు. బ్రాహ్మలంటే ఇటు వేదోక్తముకాదు ఇటు పురాణోక్తముకాదు. వరదా ఒకటి ప్రతిబంధకము. సంఘసంస్కారము చేయవలెనని యిష్టం. కాని సంఘము ఏమంటుందో అని భయము. ఈ సంఘ భయమే హిందూమతానికి చాలా అనర్థాలు తెచ్చిపెట్టినది. అన్ని స్వాతంత్ర్యము నాశనము చేసినది. నాకే సరియైనది అని ఆలోచించరు. నా గ్రామస్థు యింకొకరు ఏమనుకుంటారనే ఆలోచింతురు.

దొరల యిండ్లలో సాధారణముగా పెండ్లిండ్లు జరిగితే వేదోక్తముగా పెండ్లి జరుగదు. వారు మంత్రాలంతా ముక్తసర్ చేసివేయుచున్నారు. అగ్నిసాక్షిగా పెండ్లికానేమాట లేదు. సప్తపదిలేదు. స్థాలీపాకము లేదు. వరస్వాగము లేదు. కన్యాదానము లేదు. మాంగల్యము కొట్టి కడిగితే మొగ బిళ్ళకు కంటుదేమో. మంగళసూత్రమునకైన అక్షరదిక్కులు పనుపుంటారు. కాని అదైనా చాలాచోట్ల వరుని చేతిమీదుగా జరుగదు. కొన్నిచోట్ల ఆడబాపలు అనే ఒక విచిత్రబానిసలనో లేక పెండ్లికొడుకు చెల్లెలనో ఆ సూత్రధారణము జరిగింపబడుతుందేమో! వధూవరులు ఒకరికొకరు చూడవలె చేసిన ట్లు కనబడదు. "నాకే చూపుము" నిన్ను తప్ప యింకొకరిని చూడను అని భర్త అనవలె. అదే ప్రకారము భార్య శపథము చేయవలెను. పెండ్లిండ్లజరిపే మంత్రాలలో చాలా సుందరమైన అర్థాలున్నవి. ఉభయ గోత్రములవారిని కలిపే మంత్రము చాలా గంభీరముగా వుండును. ఆ మంత్రాన్ని బ్రాహ్మణులంతా కలిసి గొంతెత్తి చదివినప్పుడు వినవలెను. కాని యిది కూడ జరిగినట్లు వినపడదు. పెండ్లినిశ్చయమాత్రము చాలామందిని నానా మతాలవారిని కూడ పిలుస్తారు పాపము. కాని పరదాలో కార్యాలు జరుగవలసినందున చాలా మంత్రాలకు అవకాశం లేదు.

దొరల పెండ్లిండ్లలో అనేకపాపల సైన్యము తయారవుతుంది. వాండ్లదే ప్రజాపత్యము. దొరసానులు విడిచినజలతారుబట్టలతో తయారు. నిత్యసుమంగళులు. ఇంకేమికావలె. వారిదే రంగమంతా. సంభాషణము కూడుతుంది. కాని యెన్నడును చూడని వారు వాండ్లను చూచిన ఇదేదో తురకలయింట్లో పెండ్లికి వచ్చినామా అని ఒక గొప్ప ఆస్తినాస్తి విచికిత్సాసాగరములో పడిపోతారు. అంగీలు రూమీటోపీలు. వాటిపై పచ్చులు నైతిక్యలాదులుంటవి, షేర్వానీలు, పదులు పైజామాలు, ఈతనునా నాన్న పిలవలసే అందుకు వారి సంభాషణ చూస్తే చాలును. హాస్య సమ్మిళితమై కల్తిలేని ఉర్దూ సంభాషణ.

అనేకులైన దొరల పెండ్లిండ్లలో భోగము మేళాలు ముఖ్యాం. నాచవిద్య మాత్రం కనబడదు. ఆ స్త్రీ పరిమళములు చూచేదానికే సరికిరావు, వారి గానములో సభ్యుల సరసాలు. అంతా సందడి సరసమై పోతుంది. సభ్యులంతా అనిమిషులు. సాను అంతా రంభాతిలోత్తమాలు.

గొప్పగొప్ప పెండ్లిండ్లలో మంచిమంచి బిలాయతీ షరాబు—వాటి పేరు—బియర్, షాంపేన్ వగైరా—బాగా ఖర్చౌతుంటది. ముల్కి కస్తు పోటుగా పోటుగా ఉంటుందేమో. దొరలయిండ్లలో పెండ్లిటంటే అంతా మాంసమే వంటలే. పోలావ్, బిర్యానీ, ఖుర్మా, ఖైమా, పులుసు, చేపలు, కోడిగ్రుడ్ల ఆమ్లెట్ వగైరాలు. సాధారణముగా గ్రామాలలో బీదల యిండ్లలో పెండ్లి అయిందంటే పొల్లప్పుడు మాంసము తినిరా పెండ్లికొడుకులలో ఆ ౧౬ దినాలు నాగము చేయుదురు. కాని దొరలకు "మార్గవిచారణ లేదు"

మొన్న శ్రీయుత పింగిలి వేంకటరామారెడ్డి గారి కుమారుల వివాహములలో కొంతసంస్కారము జరిగించవచ్చును. భోగము వారి నోట్లో మన్ను. వరదక్షిణలు లేనందున కన్యాదాతలు రక్షింపబడినారు. బియర్ వ్యాపారులు పోయినారు. జనానా కొంత వదలుకొన్నారు. అనవసరమైన ఖర్చులు లేవు. మందుల బొట్లు ధూమ్‌ధామ్ లేదు. ఊరేగింపులు లేవు. సంభావన బ్రాహ్మలకు దండుగ లిచ్చుకొనుట మానినారు.

కాని యింకను సంస్కరింపవలసిన అవసరము చాలకలదు. చిలుక పల్కులుగా బ్రాహ్మలచే మంత్రాలు చదివించ కూడదు. వేదోక్తముగా వివాహములు చేయించితీరవలెను. హోమము చేయించవలెను. సప్తపది ఉండితీరవలెను. ఈ ప్రకారముగా జరిగించని బ్రాహ్మల వెళ్లగొట్టవలెను. సక్రమముగా, సలక్షణముగా, వేదోక్తముగా, తెనుగు అర్థము చెప్పుతూ వధూవరులకు మంత్రార్థాలు బోధించుతూ పెండ్లి జరిపించే శ్రీయుత ఆదిపూడి సోమనాథ రావు గారి వంటివారు చాలమంది దొరకుదురు. సోమనాథరావుగారు సికింద్రాబాదులోనే నివాస మేర్పరచుకున్నారు. గోలకొండ పత్రికలో విచారించిన వారి విలాసము తెలియకపోదు.

పెండ్లిండ్లలో వస్త్రాల "చదివింపులు", బంధువులు స్నేహితులు ఒకరొకరు రెండువందలు మూడువందలు విలువగల విదేశీబట్టల కొని వధూవరులకర్పించుట లేక నగదురూపకముగా బ్రాహ్మలచే మంత్రోక్తముగా చదివించుట అనవసరభారమే! సాధారణజనులైన వారికొంపలు ఈభారముక్రిందనే కూలిపోవును. మితవ్యయము సంపూర్ణముగా ఆచరణలో పెట్టవలెను. ఆడంబరాలన్నీ వదలుకోవలెను.

ఈప్రకారముగా వ్రాయుటచే చాల మందికి కోపము వచ్చునేమో! ఉన్నదున్నట్లంటే ఊరూరికి నచ్చిరాదంట. యథార్థ వాది లోక విరోధియగును. ఆయినను ఎవరేమనుకొన్నను గుణజ్ఞులైనవారు ఈ విషయములో నేనేవి మంచివో గ్రహించి ఏవిచెడ్డవో విసర్జించి అందరికిని ఆదర్శప్రాయులౌదురని మనవి చేస్తున్నాను.

---

# సికింద్రాబాదు అల్లరులు తగ్గుట

౨౬ ఆగస్టు ౧౯౩౫ సోమవారము

ఈరోజు మధ్యాహ్నము సికింద్రాబాదులో స్థితి మామూలు దశలో నుండెను.

హైద్రాబాదు సికింద్రాబాదుల మధ్య నడచు బస్సు సర్వీసు తాత్కాలికముగా ఆపబడియుండెనుగదా! ఇప్పుడు మరల ఆసర్వీసు నడచుచున్నది.

అయినను ఇంకను జాగ్రతపడుట మంచిదను అభిప్రాయముతో సికింద్రాబాదు పట్టణ పోలీసులు కల్లుసారాయి దుకాణములను మూతవేసియుంచవలసినదని ఆజ్ఞ చేసియున్నట్లు తెలిసినది.

హయిద్రాబాదు పోలీసువారు వార్తాపత్రికలకు సికింద్రాబాదులో జరిగిన విషయములను గురించి అధికారుల అనుమతిలేని వార్తలనుగాని లేక అతిశయోక్తులతో గూడిన వార్తలనుగాని ప్రకటింపరాదని హెచ్చరిక చేయబడినది.

లెఫ్టినెంటుగారి కార్యదర్శియగు ఖాంప్సనుగారు అధికారపత్రము ప్రకారము ౪౪ మందికి గాయములు తగిలెననియు, ౨౨ మంది ఆస్పత్రిలో చేర్పబడిరనియు, ఒక్కనికిమాత్రము బలమైనగాయములు తగిలెననియు, ఒకడు మరణించిరనియు వ్రాసి తెల్పినారు.

ఈ ఖాంప్సనుగారు గత శనివారము రాత్రి (అల్లరులు జరిగినప్పుడు) తనిఖీచేయుచుండిరి. మరియు తామే స్వయముగా నిరాయుధులై అనేకులు అల్లరిచేయువారలనుండి లాఠీలను ఊడదీసుకొనియుండిరి. ఒకమోటారు ప్రమాదములో ముసల్మానుడొకడు మరణించియుండెనని చెప్పబడియుండెనుగదా! ఆప్రమాదము ప్రస్తుత అల్లరులకు సంబంధించినదిగాదు. అల్లరుల సమయములో కె. ఇ. యం. ఆస్పత్రిపై రాళ్ళు రువ్వబడెనుకాని నష్టమేమియు జరుగలేదు.

అధికారులు యీ అల్లరుల కన్నిటికిని మొదటజరిగిన రథోత్సవము ఇదివరలో సాధారణముగా ఒకప్రక్క సందిలోనుండి పోవుచుండెడిదనియు, యీసారి మసీదుముందుగా పోవుట క్రొత్తగ జరుగుటచే ముసల్మానులకది గిట్టలేదనియు తలచుచున్నారు.

హయిద్రాబాదునగరమునుండి, మ. ఘ. వ. నిజాంరాష్ట్రములోని యితరప్రదేశములనుండిగాని ఉద్రేకమెక్కిన గుంపులను రానీయకుండ ఆపి, సికింద్రాబాదు పోలీసులకు తోడ్పడినందుకు హయిద్రాబాదు పోలీసులను ఖాంప్సనుగారు చాలపొగడిరి.

ఈ అల్లరుల విషయమై అధికారుల విచారణ యేమికాని అవసరమని ఖాంప్సనుగారు తలచుటలేదు. కాని యీ అల్లరులకు ప్రేరకులైన నాయకులు శిక్షింపబడుదురనియు, చనిపోయిన ముసల్మానుని శవమువిషయమై విచారణ జరుపబడుననియు చెప్పిరి.

### కొద్ది ఆందోళన

ఈ ఉదయము నల్లగుట్టప్రాంతములో కొద్దిగా అలజడికలిగెను. ముగ్గురు పెద్దవారు ఒక ముసల్మానుయింటిలో దూరుచుండిరని యింటివారు కేకలువేసిరట. కొందరు ముసల్మానులు అక్కడికి సహాయమునకై పోయిరట. పోలీసువారును తత్క్షణమేవచ్చిరి. కాని యీలోగా పెద్దవారు పారిపోయిరట.

ఆవిషయమునుగూర్చి ఆసోసియేటెడుప్రెస్సు యిట్లుచెప్పుచున్నది. ఒకయింటిలో యెవరో జొరబడగా అతనిని చంపదల్చిరి. పరికించ ఆక్షేపించువారు అక్కడి ముసల్మానులచే తరిమివేయబడిరి. తర్వాత గాస్సుమండిలో అల్లరిపుట్టినట్లు వదంతిలేచెను. కాని పోలీసులు ఒకహిందువుని యింటిలోనికిపోయి ఒకకత్తిని, ఒకగొడ్డలిని, కొన్నిరాళ్ళను తీసికొనిపోయి, యింటియజమానిని అరెస్టు చేసిరి.

హిందూ దుకాణదారులు చాలమంది హర్తాల్ చేయుచున్నారు. అనేకులు హిందువులు పట్టణము వదలిపెట్టి పోయినారు.

ఈఉదయము పోలీసులవశములోనుండిన ౧౦౦ మంది హిందువులను, ముసల్మానులను వదలిపెట్టబడిరి.

### దుకాణదార్లకు ప్రార్థన

లాలాగుడ వర్కుషాపులో అల్లరలేచినదను నిరాధారమైన వదంతివల్ల కొందరుపనివాండ్రు పనికి రాకపోవుటతప్ప మరియేదియు జరుగకుండ యీరోజు నెమ్మదిగా గడిచిపోయినది.

ఈరోజు సాయంకాలము రెండు చిన్న అంతరంగిక సభలు జరిగినవి. మొదటిదానిలో హిందువులయొక్కయు, ముసల్మానులయొక్కయు, క్రైస్తవులయొక్కయు, పార్సీలయొక్కయు నాయకులు ఉపన్యసించుచు హర్తాల్‌నుయింక ఆపివేసి జరిగిపోయినదానిని మరచిపోవలసినదని హెచ్చరించిరి. కాని యీ సలహా హిందువులకు నచ్చక తమ నాయకులను విచారించవలసిన తామేమియు చెప్పజాలమనిరి.

కావున, తర్వాత దుకాణదారుల సభ జరిగెను. ఆసభలో దుకాణదారులు తాము దుకాణములు తెరచినచో తమకేమియు నష్టముగాని కష్టముగాని కలిగించబడకుండునట్లు అధికారులును, ముసల్మానులును హామీ నీయవలసినదనిరి. ఈసభ యెటువంటి తీర్మానించకయే ముగిసెను. కాని త్వరలో పట్టణములో మామూలు పరిస్థితులను నెలకొల్పుటకు ప్రయత్నములు చేయబడుచున్నవి.

— (టైమ్సుఆఫ్ ఇండియా)

## రాజా ఐ. వి. కృష్ణారావు గారి విమానప్రమాదము

శ్రీ. శ్రీ జటప్రోలు మహారాజుగారి అల్లుడగు రాజా ఐ. వి. కృష్ణారావుగారు మరియిరువురు తెల్లవారితో గూడ సికింద్రాబాదులో విమానములో కెక్కి మద్రాసునకు పోవుచుండగా దారిమధ్యలో ఆవిమానముయొక్క రెండు రెక్కలును విరుగుటచే, ఆవిమానము నెల్లూరికి ౨౦ మైళ్ళ దూరమున కందుకూరు తాలూకాలోని చప్పటపాలెం గ్రామ సమీపమున పడమటిదిక్కున నున్న మాగాణి భూమిపై బడినది. పడునప్పుడు బ్రహ్మాండమైన శబ్దమయ్యెనట. విమానములో నుండువారందరును కీర్తిశేషులైరి.

రాజా కృష్ణారావుగారు ఆసాయంకాలము మదరాసులో జరుగనున్న ఫ్లైయింగ్ క్లబ్బు సభకు అధ్యక్షత వహించుటకై పోయి ఉండవలసినవారు. కాని దారిమధ్యలో ప్రమాదము జరిగెను. మద్రాసు విమానాశ్రయము వద్ద రాజాగారికై మధ్యాహ్నము 12 గంటల నుండి వారకొరకు యెదురుచూచుచుండిరి. సాయంకాలము 3 గంటలైనప్పటికిని జాడ లేకపోగా ఆందోళన కలిగెను. రాత్రి ఏడు గంటలకు నెల్లూరు జిల్లా అధికారుల ద్వారా జరిగిన ప్రమాదము తెలిసెను.

రాజా కృష్ణారావు గారు సమయమునకు రానందున మరియొకరి అధ్యక్షతతో క్లబ్బు సభ వేరె కార్యక్రమము జరిగెను. నూతన సంవత్సరమునకు కృష్ణారావుగారు క్లబ్బు ఉపాధ్యక్షులుగ యెన్నుకొనబడిరట. దురదృష్టము! వారు జీవించియుండ లేకపోయిరి!

శవము 27 ఆగస్టునాడు మధ్యాహ్నము మూడుగంటలకు హైద్రాబాదు నగరములో జటప్రోలువారి బంగళాయగు సురభివిలాసుకు తేబడుననియు, అక్కడినుండి కొల్లాపురమునకు అంత్యక్రియలకై గొనిపోబడుననియు తెలిపినది. శవము [illegible] 27 ఆగస్టునాడు సురభివిలాస్ అంతయు దుఃఖముతో నిండియుండెను. ఆసాయంకాలము నగరమంతయు ఖాళీ అయినది. అందరు కొల్లాపురమునకు పోయిరి.

## దేశరక్షణమందు హిందువుని బాధ్యత

బౌద్ధమతము చే

సోమరులైన హిందువులకు హెచ్చరిక

దేశరక్షణలో హిందువు లనకెంత బాధ్యత గలదో గుర్తించక పోవుచున్నారు. ౭ కోట్లమంది మహమ్మదీయులు ఒకకోటమందికై నిసలను దేశరక్షణార్థము సమర్పించుచుండి ౨౨ కోట్ల సంఖ్యగల హిందువులు తమవంతు ౨౦ కోట్లమంది సైనికులనైనను అర్పించగలిగి యుండవలెను. ఇంతమంది సైనికులు అవసరమాయనిన అవసరమే. అట్టిస్థితిలో హిందువులు దేశరక్షణమునకై రెపవంపును సమర్పించలేకపోయిన — అది అవమానకరమే.

డాక్టరు మూంజీగారు

ఇటీవల ఒక సైనిక శిక్షణాలయమును స్థాపించదలచిన డాక్టరు మూంజీగారు అగస్టు ౧౫ తేదీనాడు బొంబాయి స్వస్తిక్ లీగువారి యాజమాన్యమున జరుపబడిన సభలో ఉపన్యసించుచు చెప్పినవిషయములు. వారింకను క్రింది విషయములను తెల్పిరి.

హిందువులు అందుండి సైనికులను అర్పించవలయునన్న వారికి సైనిక శిక్ష లే అవసరము. వారు ఆంగ్లేయుల ధైర్యసాహసముల నేర్చుకొనవలెను. ఇందుకై ఒక సైనిక శిక్షణాలయ మవసరమగుచున్నది.

పూర్వకాలము హిందువులు చాల శౌర్యధైర్యములు గలవారుగ నుండిరని వేదములలో చెప్పబడియున్నది. కాని బౌద్ధమతమువచ్చి హిందువులకు సోమరితనమును తెచ్చిపెట్టినది. అహింసను, శాంతిని ఉద్బోధించి హిందూదేశము అనేక విదేశీయుల పాలబడియుండవలసి వచ్చినది.

ఇప్పుడు హిందువులలో శౌర్యధైర్యాలను పునరుద్ధరించుటకు సైనిక విద్య అవసరము. క్షత్రియ జాతివారలప్పటివలె యుద్ధము చేయరాదని శాస్త్రములలో లేదు. అంతేగాక దేశరక్షణకై అందరును శిక్షపొందవలెనని స్పష్టముగా చెప్పబడియున్నది. కావున హిందువులు ఆంగ్లేయుల ననుకరించి ప్రతిహిందూ బాలునకును సైనికశిక్షణ మిప్పించుదురుగాక!

రంపు! మనమెంతరముకలసి?

సయ్యదు సులేమానునద్వీ ఉపన్యాసము

(ఈమధ్య ఉత్తర హిందూస్థానమునుండి వచ్చిన విఖ్యాత విద్వాంసులు. ఇటీవల మన నగరమున మత విషయికోపన్యాసము లిచ్చుచున్నారు. వీరిటీవల చేసిన యొక యుపన్యాసము నుండి హైదరాబాదు పత్రికలో (౧౪-౧౧-౪౫) లో నున్నది. అందలి ముఖ్యవాక్యము లివి.)

మన మ్హదీయుల విజయమునకు కారణము వారి వ్యవహారములందు అంతర్గర్భితమై యున్నది. అదియేది? అది వారి మతవిశ్వాసము. ఇట్టి గొప్ప యుదాహరణముల ప్రదర్శించినది ఒక అరేబియా దేశము మాత్రమే కాదు హిందూదేశ చరిత్రయందు కూడ ఇట్టి సంఘటనములు గలవు. మహమ్మదు ఖాసిం, మహమూదు గజనీల కొద్ది పాటి సైన్యములు, ప్రసిద్ధ రాజుల గొప్ప గొప్ప ప్రచండ సైన్యములతో పోరాడుటయు గాంచుట నేటికి ఆ విజయోత్సవములకు సాక్ష్యమిచ్చుచున్నవి. మొగలాయీలకు ముందు పాలనారంభమున కూడ ఇదియే కానవచ్చుచున్నది. బాబరు వెంటనున్న సైన్యము ఎంత? పన్నెండువేలు మాత్రమే! సారాంశ మేమనగా, నేను చెప్పిన సిద్ధాంతమును స్పష్టపరచునట్టి సంగతులు చరిత్రయందు వందలకొలది కలవు. ముసల్మానులలో ఆకాలమున అగ్ని పర్వతములవంటి తీవ్రతగల అగ్ని ప్రజ్వలించుచుండెను కాని నేటికాలమున ఆయగ్ని (మతవిశ్వాసమను అగ్ని) ముసల్మానులలో నశించి చిన్న మిణుకుమిణుకుమనుచు శరీరములో ఉలము. ఈవిధముగా ముస్లిములలో మతవిశ్వాసము తరిగిపోవుటవల్ల ... వెనుకటి పదునారవ శతాబ్దములకు పూర్వము, ముసల్మానులు మహమ్మదు గారి పవిత్ర వాక్యముల చేతగాక ఉత్కృష్టమగు ఉదాహరణముల సృష్టించిన విధముయొక్క ప్రభావ మెట్టిదో మనమెరుగుదుము. ఆ ప్రాచీనమైన ఆవేశమును మనలో ఉద్భవింపజేతము!

## గాలి, వెలుతురు చొరని గదిలో మహాయోగ దీక్ష

పదిరోజుల తర్వాత పారాయణ, సమారాధనలు

నాయన్నా యనగారింటిలో శిష్య సమేతుడైన గృహస్థాశ్రమయోగి

(మా విలేఖరుడు)

సికింద్రాబాదు, 23-8-1935 —

ఈ యువసం॥ శ్రావణ బ॥ ౮ బుధవారము శ్రీకృష్ణాష్టమి పర్వదినమున (21-8-35) గుంటూరు జిల్లా, తెనాలి తాలూకా, పెద కొండూరు గ్రామ వాస్తవ్యులు, బ్రహ్మశ్రీ పిల్లెల రామయోగీంద్రులవారు, నిజాము రాష్ట్ర హైదరాబాదు, బేగంపేటలో శ్రీ ధర్మవీర వామన్ రామచంద్ర నాయకుగారి మకుటాశ్రమమునందు, ప్రాణాయామ పూర్వకముగా, దేహేంద్రియ ప్రాణమన ప్రచారశూన్యమైన నిర్వికల్ప సమాధి దీక్షను ఉదయం 10-0 ఘంటలకు ప్రారంభించి యున్నారు.

శ్రీయోగిగారు తాము దీక్షకు యే విధమైన ఆటంకములు కలుగకుండునట్లు నిర్బంధమైనట్టి యొక గదిలో వెలుతురు, గాలి చొరకుండునట్లు యేర్పాటుచేసి అందుచారు యోగాసనమున కూర్చుండియుండగా గది తలుపులుమూసి తాళము వేయవలెనని శ్రీ వామన్ నాయకుగారిని కోరిరి. శ్రీ నాయకుగారు ఆ ప్రకారమునే యేర్పాటుచేసిరి. పిదప యిదివరకు 25-8-1935 తేదీ ఆదివారమున మధ్యాహ్నము నుండి, వారి యోగదీక్షకు భంగము కలుగకుండునట్లు యితరులు దర్శింపవచ్చుననియు, పది యవ దినమున అనగా (31-8-35) తేదీ శనివారము ఉదయమున 4-5 ఘంటలవరకు ప్రణవనాదము వినవచ్చుననియు అప్పుడు వారిచెవిలో "తత్వమసి" వాక్యములు స్పష్టముగ వినబడునంతవరకు చెప్పవలెననియు, తరువాత స్నానము చేయించవలెననియు, తదనంతరముగా భాగవత పారాయణములు, సమారాధనలు మున్నగునవి జరిగించుచుండవలెననియు శ్రీ యోగీంద్రులవారు శ్రీ నాయకుగారికి చెప్పిరి.

శ్రీయోగిగారు గృహస్థాశ్రమమున నున్నారు. ఇంతకు పూర్వము వీరు యిట్టి దీక్షను, కలకత్తా, జయపూరు, శ్రీకాకుళం, ఏలూరు, గుడివాడ, మొదలగు పురములయందు జరిపినట్లు తెలియుచున్నది. దీక్ష ప్రారంభ సమయమున, శ్రీ నాయకుగారును, యోగిగారి శిష్యులలో శ్రీ P. V. R. దీక్షితులు, K సోమయాజులు, శ్రీనివాసులు నాయుడు గార్లును యితర భక్తులును పాల్గొనిరి.

అందమైన రబ్బరుముద్రలు అచ్చుపసులు

సకాలమున సరసమైన ధరలకు చేయబడును. నమూనాల పుస్తకము కొరకు పంపుడు. జిల్లాలవారు ఆర్డరుతో ౧ రూ॥ అడ్వాన్సు పంపవలెను.

ప్రేమసాగర ముద్రాక్షరశాల,
గౌలీగూడ, హైదరాబాదు (దక్కన్).

క్రొత్త ఫ్యాషను చీరెలు

బొంబాయి రకములు వచ్చియున్నవి ఒకసారి దయచేసి చూడుడు.

ప్రసిద్ధిగల వస్త్రకుడు

ఆర్. ఆర్. గోపాల్

(బ్రాంచి మొహియొద్దీన్ బిల్డింగు, ఆబిడ్ రోడు. హైదరాబాదు.

హెడ్ ఆఫీస్ పత్థర్‌గట్టి, హైదరాబాదు.

ఆంధ్రులకు:
౩౦ లక్షల నిజాం రాష్ట్రాంధ్రుల అభ్యున్నతికి ముఖ్యసాధనము గోలకొండ పత్రికా పోషణము.

# గోలకొండపత్రిక

వర్తకులకు:
నిజాంరాష్ట్రపు ఎనిమిది జిల్లాలలోని ఆంధ్రులలో మీవర్తకవృద్ధికి సాధనము? గోలకొండ పత్రికలో ప్రకటనము.

సంపుటము 10 | ఆగస్టు 29 వ తేదీ 1935 సం॥ గురువారము | సంచిక 32

(రాత్రి)

ఈదినము పోలీసులు యెంత జాగ్రత్తగా నుండినను ఈరాత్రి గలాటా విజృంభించనే విజృంభించెను. ఎక్కడ జూచినను హిందువులను, ముసల్మానులను పట్టుకొని కొట్టుచుండిరి. తుపాకులను [illegible] ఎక్కడను కొన్ని మకానులపై [illegible] గిలిగించిరి. ఇంకకొన్ని [illegible] చెప్పనైతేను, ఇంటికప్పుల నుండి పెంకులు విసిరి కొట్టెను. ఎటుచూచినను పెద్ద రాళ్లు పడ్డుచుండెను.

కే. ఇ. యం. అస్పత్రిలో విచారించగా గాయములు తగిలినవారు ఒక్కరాత్రి ఒకరు సాధారణముగా వచ్చినప్పటికిని యెక్కడ నుండి వచ్చిరనియు, సుమారు ౪౦ మంది అస్పత్రిలో చేర్చుకొనబడిరనియు, ఇంకను అనేకుల గాయములకు కట్లుకట్టబడెననియు తెలిసినది. ఇంతమందికి చికిత్స చేయుటకు అధికముగా కొందరు డాక్టర్లును, నర్సులు తెప్పించబడిరి. గాయములు తగిలినవారలు అనేకులు అసుపత్రికి చేరుచుండిరి. అట్లుచేర్చబడినవారిలో నొకడు ముసల్మానుడు [illegible] యాస్పత్రిలో నుండెను.

బయటి సహాయము

జనుల చేతులపై చాల దెబ్బలు పడినవి. కొంతమంది క్రైస్తవులకుగూడ గాయములు తగిలెను. సికింద్రాబాదు పట్టణములోని హిందువులకును ముసల్మానులకును తోడుగా చుట్టుప్రక్కల గ్రామముల నుండి అనేకులు హిందూ ముసల్మానులు వచ్చిరి. ఇంకను యితర ప్రదేశములనుండియు అనేకులు వచ్చిరి.

రెసిడెంటుగారి కార్యదర్శియగు లాంప్సను గారు పోలీసుసూపరింటెండెంటుతో కలిసి గలాటా జరుగుచున్న స్థలమునకు వచ్చిరి. రెసిడెంటు, డి. జి. మెకన్జీగారు రాత్రివేళ వచ్చిచూచిపోయిరి.

౨౫ ఆగస్టు ౧౯౩౫

ఈరోజు ఉదయము పరిస్థితులు శాంతముగా నుండెను. కాని ఉభయపక్షములలో ఉద్రేకము తగ్గినట్లు బాగుగా కానరాదు. వీధులయందు జనులు అక్కడక్కడ గుంపులుగుంపులుగా చేరియుండిరి. కొంతమందికి దెబ్బలుతగిలి గాయములైనవి, కొంతమంది మరణించినది నిష్కర్షగా తెలియరాలేదు.

కాని నేటిరోజు మొత్తముపై పరిస్థితులు స్థానిక పోలీసుల చేతులలోనికి లొంగినవి.

విచారించగా ఉదయము ౧౦ గంటల వరకు అనేక మిఠాయి దుకాణములు రౌడీగుంపుల చే లూటీ చేయబడెననియు, అక్కడక్కడ కొంతమంది [illegible] కాలినవనియు తెలిసినది. పోలీసు అధికారులను [illegible] లాఠీకట్టెలను లాగికొని సుమారు ఒకగుంపుమంది హిందువులను ముసల్మానులను [illegible] ప్రయత్నించినందున అరెస్టు చేసిరి.

౨౫ ఆగస్టు నాటి రాత్రిఅంతయు రెసిడెన్సీ మేజిస్ట్రేటు ఎ. జె. ఆండర్సనుగారు గలాటా జరుగుచున్నప్రదేశములలో పరిస్థితులను స్వయముగా గమనించుచుండిరి. వారు అర్ధరాత్రి సమయమున కొద్దిమంది పోలీసులను మాత్రము వెంటబెట్టుకొని ధైర్యముతో గలాటా జరుగు ప్రదేశముల యందు [illegible] పాసులను లాగుకొనిరి. వాటిలో నొకటి వారి అఫీసులో పోవుచుండగా వారిపై గుండుపెట్టబడెనని చెప్పబడుచున్నది. ఆ తుపాకిని యిచ్చివేయవలెనని మేజిస్ట్రేటుగారు దాని సంబంధించినవారి నడుగగా, సొంతదారుడు యిచ్చివేసెను.

ఈదినము రెసిడెంటు అగు డి. జి. మెకన్జీగారును, వారికార్యదర్శియగు లాంప్సను గారును, పోలీసు ఉద్యోగులును కె. ఇ. యం. ఆస్పత్రికి పోయి గాయములు తగిలినవారిలను చూచిరి. ఇంతవరకు ౫౦ మందికి గాయములు తగిలినట్లును, వారిలో ౪౧ మంది హిందువులనియును, ఇరువురు క్రైస్తవులైనట్లును విచారించగా తెలిసినది. [illegible] అస్పత్రిలో చాల ప్రమాదకరమైన స్థితిలోనుండెను. గత [illegible] తగిలిన గాయములవలన యిరువురు ముసల్మానులు మరణించిరి.

హిందువులు కొందరు గలాటాలో భయపడి సికింద్రాబాదులో గలాటా ప్రదేశములనుండి లేచిపోవుచుండిరి.

సికింద్రాబాదులో ప్రసిద్ధవకీలును, సంఘసంస్కర్తయునగు తాతాచారిగారిని విచారించగా వారు అంతకుముందు రోజురాత్రి ఉభయ పక్షములవారిని సమాధానపరచుటకై పట్టణములో తిరుగుచుండినప్పుడు, తమకుకొన్ని లాఠీదెబ్బలు తగిలినవనియు, కాని కొంతకొంతవరకు తాము గుంపుల ఉద్రేకమును తగ్గించగలిగితిననియు చెప్పిరి.

కంటోన్మెంటు బోర్డుకు ముసల్మానుల చే వారల ప్రతినిధిగా యెన్నుకొనబడినవారును, జామామసీదు ట్రస్టీలలో నొకరును అగు ఖాన్‌బహాదర్ అహమ్మద్ అలాఉద్దీన్ గారిని అడుగగా, వారు మసీదుసమీపములో నున్న [illegible] ఉపయోగించుకొనుటకు తమకు హక్కుగలదని హిందువులు చేయువాదము న్యాయమని తాను అంగీకరించుచున్నాననియు, కాని ఉద్రేకపూరితులైన జనులగుంపులకు ఆసంగతిని నచ్చచెప్పుట చాల కష్టమనియు, అందువలన ఆట్టి పరిస్థితులలో సరియైన మార్గము యీగలాటా యొక్క మొదటిరోజు మేజిస్ట్రేటుగారు అవలంబించియుండినదేయనియు చెప్పిరి. ముసల్మానులకోరికలకు విరుద్ధముగా ఉత్సవమును ఒక క్రొత్తమార్గమున తీసికొనిపోవలెనని పట్టుబట్టుట వివేకముకాదని వారు చెప్పిరి.

ఈరోజు నేను (టైమ్సుఆఫ్ యిండియాపత్రికయొక్క స్వకీయవిలేఖరి), మార్కెట్టుస్ట్రీటు మొదలగు ముఖ్యములగు గలాటా ప్రాంతపు వీధులగుండా కారులో తిరిగి చూచితిని. వీధులలో గుంపులు లేకుండెను. దుకాణములు అన్నియు మూయబడినవి. హైదరాబాదు సంస్థానాధికారులు హైదరాబాదునుండి సికింద్రాబాదుకు జనులను రానీయకుండ అటంకపరచియుండిరి? సికింద్రాబాదులోని పరిస్థితులింకను విషమించియుండెను. అయినను బయటివారు పలువురు సికింద్రాబాదు పట్టణములోనికి ప్రవేశించిరి.

హైదరాబాదునగరములో సికింద్రాబాదు పరిస్థితులు యేమాత్రము ప్రతిఫలించకుండ అధికారులు కట్టుదిట్టములు గావించిరి.

౨౫వ తేది ఆదివారము, ప్రభుత్వకార్యాలయములకును అనేకములగు యితరకార్యాలయములకును సెలవురోజు కనుక మరల గలాటా జరుగునేమోయని భయము కలిగెను. అందువలన సైనికులు సిద్ధముగానుండబడిరి.

పరిస్థితులేమైనను విషమించినచో పనిలోకి మారుటకు సిద్ధముగానుండవలెనని వారు [illegible] రెజిమెంటుకు హెచ్చరిక చేయబడినదని అనుకొనుచున్నారు. కల్నల్, ఎన్. బి. డి. [illegible] గారు జేమ్సుస్ట్రీటులోనుండి పరిస్థితులను గమనించుచున్నారు.

ఇప్పుడు సికింద్రాబాదు పట్టణమంతటను పోలీసులు [illegible] నిలుపబడియున్నారు. [illegible] చాల కఠినముగా అమలుపరుపబడుచున్నది. స్థానికపోలీసులు [illegible] విషమపరిస్థితులుగాని సంభవించవచ్చుననుకొని సర్వ విధముల యత్నించుచున్నారు.

రెసిడెంటుగారి కార్యదర్శియగు జె. ఎన్. లాంప్సనుగారు పోవుచుండగా ఒక రాయి యెవరిచే విసరబడెనో యేమో వారికి [illegible] కొన్ని అంగుళముల దూరములో మాత్రమే పోయి పడినది. ఇట్లు వారు తప్పించుకొనిరని అసోసియేటెడు ప్రెస్సు వార్త యొకటి తెల్పుచున్నది.

లాంప్సన్‌గారు [illegible] లేక ఒంటరిగా ఒక ముసల్మానుల గుంపుయందు పోటికిపోయి పరిస్థితులను విచారించునపుడు వారినాయకుడొకడు తన లాఠీతోటి వారికి [illegible] క్షమాపణ వేడుకొనెను. అతడు పట్టుకొని పోబడెను.

ఒజానిగారు తలకు దెబ్బతగిలియున్నను, కొంతమంది పోలీసులను వెంటబెట్టుకొనిపోయి గుంపును చెదరగొట్టి, కొంతమందిని అరెస్టు చేసి, కట్టెలు మొదలగు ఆయుధములను వారి చేతులనుండి లాగికొనిరి.

ఆదివారము 25 ఆగస్టు నాటి అసోసియేటెడు ప్రెస్సువార్త యిట్లు తెల్పుచున్నది:—

“చీకటిపడినతర్వాత గొప్పవర్షము కురియుటచే తుంటరుల చురుకుదనము చాలవరకు చల్లబడెను. గలాటా ప్రాంతము అన్నిటిలోను శాంతి యేర్పడినది. అస్పత్రిరిజిస్టరును పట్టిచూచినచో ఈరోజు 41 మంది గాయపడినట్లును యిరువురు మరణించినట్లును తెలిసినది. గలాటాప్రారంభమైనప్పటినుంచి మొత్తము 73 మందికి గాయములు తగిలినట్లు తెలిసినది. అనేకహిందువుల (కోమటి) కుటుంబములు యీరోజు ఉదయము సమీప గ్రామాలకు వెళ్లిపోయినవి.”

ఇంతకుముందేతర్వాత మా సికింద్రాబాదు విలేఖరి మాకు తంతిలో నిట్లు తెలియజేసినాడు. “సికింద్రాబాదులో విశాలస్థలములలో అక్కడక్కడ కొట్లాటలు జరుగుచునే యుండెను. ముఖ్యముగా రైల్వేస్టేషనుకడ్డ బోయిగూడలో ఉగ్రముగా జరుగుచుండెను. ఒకహిందువునకు బలమైన గాయములు తగిలినందున అస్పత్రిలో చేర్పబడెను.

హైదరాబాదు నగరమునకు సంబంధించిన అరబ్బులు సికింద్రాబాదులో అనుమానించదగిన విధమున వీధులలో తిరుగుచుండిరి వారిని అరెస్టుచేయుటకు పోలీసు స్టేషనుకు కొనిపోబడిరి. తర్వాతివారిని హైదరాబాదునగర పోలీసులకు అప్పగించబడిరి. హైదరాబాదు నగరమునుండి ఆరబ్బులు కొందరు తప్పించుకొని సికింద్రాబాదు పోలీసు స్టేషనుకడ్డ కాపుగాపెట్టబడిరి. బహుశా యీకాపలా అరెస్టుచేయబడినవారిని యెక్కడికైనా తప్పించుకొనిపోకుండ కాపాడుటకుగాను ఉంచబడియుండును.

మేజిస్ట్రేటుగారు జేమ్సుస్ట్రీటు పోలీసుస్టేషనువద్ద ప్రాంగణవిచారణచేసిరి. ౧౭ మందికి [illegible] జైలుశిక్ష విధించిరి.

ఈరోజు సాయంకాలము రెసిడెంటుగారు [illegible] పోలీసులతో పరిస్థితులను చర్చించిరి.

బ్రిటిషు ప్రదేశముయొక్క సరిహద్దులోనున్న [illegible] బాదులో అనేకులు ముసల్మానులు చేరిరి. కాని హైదరాబాదు పోలీసులువెంటనే వచ్చి వారిని సికింద్రాబాదుకు పోకుండ ఆపిరి. సికింద్రాబాదుకుపోవుదారులను గమనించబడుచున్నవి. బస్సుసర్వీసు ఆపబడినది.

ఆగస్టు 25 వ తేదినాటి అసోసియేటెడు ప్రెస్సువార్త యొకటి క్రిందివిధముగ చెప్పుచున్నట్లు టైమ్సుఆఫ్ యిండియాపత్రిక ప్రకటించినది:—

౧౪౪ వ సెక్షను ఆజ్ఞ అమలుపరచుటవలన పరిస్థితులు చాల చక్కబడెను. ఎటువంటి గొప్ప గలాటాగాని జరుగలేదు. అర్ధరాత్రి వేళను పరిస్థితులలోని అందోళన తగ్గి విశ్వాసము ప్రబలెను. కొంతకాలము వరకు అక్కడక్కడ గొందులలో విడివిడిగా తిరుగువారిపై దెబ్బలు పడుచుండెను, అందువలన ౫౦ మందికి గాయములయ్యెను. అట్లు గాయపడిన వారిలో ౧౫ మంది కే. ఇ. యం. అస్పత్రిలో చికిత్సకై ఉంచబడిరి.

ఈలోగా పోలీసుల జట్లు కొన్ని లారీలు పట్టుకొని వివిధస్థలములలో తిరిగి 25 మందిని అరెస్టుచేసెను. అనేక ఆయుధములుకూడ స్వాధీనపరచుకొనబడెను. వీధుల సందు గొందులలో [illegible] వారలు తనిఖీచేయబడిరి. ఈగలాటాలు ముఖ్యముగా ఘాన్సమండి, పాన్‌బజారు, [illegible] స్ట్రీటు, [illegible] గుడివీధులలో జరిగెను. రాత్రి 11 1/2 గం॥ల వేళకు శాంతినెలకొనెను. రెసిడెంటుగారి కార్యదర్శియగు జె. యన్. లాంప్సన్, డిప్యూటీపోలీసుసూపరింటెండెంటు అగు ఒజానీ, జిల్లామేజిస్ట్రేటు అగు అండర్సన్ గారలు అర్ధరాత్రివరకు పరిస్థితులను కనిపెట్టుచు అక్కడ నేయుండిరి.

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad. Editor: K. Balakrishna Reddy.

## హిందీవలన భారమా

మ. రా. రా. శ్రీ గోలకొండ పత్రికాధిపతి గారికి:-

"హిందీ ప్రచారక సభ" వారి నిర్బంధమును గురించి ఇటీవల, రహబరె దక్కన్ పత్రికయొక్క ప్రధాన వ్యాసము వ్రాయుచు, ఈ భాష ప్రచారమునకు వచ్చినచో నిజాం రాష్ట్రములోని హిందూ బాలురపైన "ఇంకొక క్రొత్తభాష నేర్చుకొను బరువు" పడునని విచారపడుచున్నది! ఈపత్రిక హిందూ బాలురపైన గల దయాదాక్షిణ్యములకు హిందూ బాలబాలికలును, వారి మాతాపితరులును కృతజ్ఞత చూపవలయును.

యథార్థమేమనగా, నిజాము రాష్ట్రములోని హిందూ బాలురపైన నున్న "బరువు" సంగతి రహబరెదక్కనుకు నేడు స్ఫురించినది. ఈ మాట అది జన్మించిన ౧౫ సంవత్సరముల నుండి ఎన్నడును తోచలేదు. ఈ రాష్ట్రములోని హిందూ బాలురపైన నున్న బరువు హిందూ దేశములో మరే ప్రాంతములోను లేదు. బ్రిటిషు ఇండియాలోని ఏప్రాంతములో జూచినను, (౧) స్థానికభాష (౨) ఇంగ్లీషు, రెండు బరువులేగలవు. ఆట్లే, మైసూరు, తిరువాన్కూరు కొచ్చిను, మొదలగు స్వదేశసంస్థానములందును ఇదియేస్థితి. అనగా అచ్చటి హిందూబాలుడు (1) స్థానిక భాష [2] ఇంగ్లీషు రెండు నేర్చుకొనినజాలును. కనుకనే వైనచెప్పబడిన సంస్థానములలోని విద్యాధికులను బ్రిటిషు యిండియాలోని విద్యాధికులను చేదము విజ్ఞాన విషయములందును, నాగరికతయందును అంతగా కనుపడదు. కాని, హైదరాబాదు రాష్ట్రములోని హిందువగు బాలుడు నేర్చిన మూడు బరువులను మోయక తప్పదు. [1] మాతృభాష [2] ఇంగ్లీషు. [3] ఉరుదు. మొదటిదానిని అత్తతో వదలుకొనజాలడు. అను ఎందుకనగా వారి ఆచారాలు, ఆధ్యాత్మికజ్ఞానము, పూర్వ జ్ఞానము, ఆత్మగౌరవము ఎంతటి మాతృభాషపైన, ఎంతటి వలివని చైనను మాతృభాషావిమఖుని చేయజాలము. ఇక, రెండవది ఇప్పటి ప్రపంచ నాగరికత యొక్క అవసరమునుబట్టి ఎంతో అవసరమైనది. నేటి కాలమున కలిగిన స్వాతంత్ర్యమును గాంధిమహాత్మ ఆరేడు ఇంగ్లీషు భాష గొప్పదని పిలచు చున్నాడు. అది రానివాడు నేటి ప్రాపంచిక విషయములలో మార్గమునుబట్టి ప్రపంచ జ్ఞానము నెరుగుటయే కష్టము. ఈ రెండు బరువులతో సమానముగా మూడవదైన ఉరుదును హిందూబాలుడు ధన్యత నేర్వాయుండును. కాని ఈరాష్ట్ర వాను దైన కారణమున "ఉర్దూ" బరువు ఒకటి నెత్తి నెక్కించుచున్నది. ఇది ప్రాంతీయ భాష యను కారణమున మాత్రమునకు లేదు. ఉన్నత విద్యనుబట్టి కొంత గొప్పగానున్నను మనము విడిచిపెట్టుటకు వీలులేదు. మన బాల్యము కనుక వండుకొనుటకు లేదు. ఇక ఈ ప్రాంతమందున్న హిందూ బాలుడు విద్యాలయ మందున బుర్రబ్రద్దలు చేసికొను ఈ రాష్ట్రములోని మహమ్మదీయ బాలుని తలపైన రెండు బరువులుండగా, హిందూ బాలునితలపై మూడు బరువులు ఇప్పటికే యున్నవి-కాని రహబరెదక్కనుపత్రిక ఇంతకు పూర్వము హిందూ బాలుని కష్టము గ్రహించలేదు. ఇప్పుడు హిందీ ప్రచారసభ వలన హిందూబాలుని కష్టము స్పష్టముగా కన్పించినది. ఇదెంతటి వింతయోను!

కాని నా అభిప్రాయమున, హిందీయు ఉరుదుయు ఒకటేభాషగాను రెండుకావు. లిపిలో భేదముకాని భాషలోభేదములేదు. కనుక హిందూబాలుడు "ఉర్దూ" "హిందీ" ఈ రెండు బరువులలో ఏదైనా నొకదానిని భరించిన చాలును. ఉర్దూభాషను హిందీలిపిని వాడుటకు మన దయామయులగు ప్రభువులు అంగీకరించినచో, క్రొత్త బరువు హిందూ బాలునకు లేదు. అర్థమైనది వారిద్దరియుద్దేశము. రహబరెదక్కను "ఉర్దూభాషను హిందీలిపిలో వాడుకకు ప్రచారకసభవారు నిర్ణయము చేయవలెను" అని పత్రికను హిందీలిపిలో ప్రకటించి తనయాదరమును తెలియజేయగలరా? చేసిన

# మద్యము మీద అలుగుట

## ఈడిగవారితో విరోధము

### రాజీ ప్రయత్నాలు

(స్వకీయవిలేఖరి)

కొలిపాక: ౧౭-౧౧-౪౭

**కాలస్థితి**

ఇంతవరకు పునాసచేలు బాగుగా నున్నవి. ఆశ్లేష కార్తెలో వర్షము కురియనున్నను మఖకార్తెలో వర్షము కురియుచున్నది. చెరువు కుంటలకు నీరువచ్చు వర్షము కాకపోయినను, పునాస పైరులు పెరుగుటకు తగియున్నది. ఆబికారి నాటు కొచ్చినది. బావులక్రింద అహోరాత్రములు మోటలుకొట్టి పోరాడుచున్నారు. చెర్లు కుంటలు నిండనందున భాగాలలోనికి ఎక్కలేదు. వైన కృషివలన యిబ్బంది కలుగుట్లు మాత్రము పొందలేదు.

**శ్రీసోమేశ్వరస్వామివారిరథము**

సకలవరాత్రి సందర్భమున శ్రీ సోమేశ్వరస్వామివారికి గ్రామప్రజలచే క్రొత్త రథము చేయించబడినసంగతియు, రథములాగుటకై నిర్ణయముగురించి హిందూమతస్థులలోఅభిప్రాయభేదములుకలిగి నసంగతియు పాఠకమహాశయులకు తెలిసియేయున్నది. రథము పూర్తి సిద్ధమైనది. ప్రతిష్ఠ, ఉత్సవము జరిగినవి. కాని ఇంతవరకు రథశాలకట్టబడలేదు. రథముఎండలోనూ, వానలోనూ యిబ్బంది పడుచున్నది. దాని గ్రహించువారులేరు. మొదట కుతూహలతో దానిని రథము చేయుటకే చాలలేదని అనుచున్నారు. ఉత్సవములు చేసి యియుండలేదని జరిగినది అయినను లెక్కలు తేల్చి రానలిసినదంతా పనులు చేయువారులేరు. కనుకనిటువంటి సమయమందలి నిర్లక్ష్యముతో యున్నారు. పూర్వమునుండిన రథమువలె నే ఈ రథము నే నడపుమనునే కథలయ్యెను.

**వస్త్రశాలిలక్షుదల**

ఈపురమునకు నాలుగుమైళ్ళదూరమునున్న ఆలేరులో ఈడిగవానికి పెద్దమ్మశాలి భార్యయుండెను యిరువురికి మాటలు పెరిగెను. వానిపై ఈడిగవాడు పద్మశాలినిదిట్టిబుధవారము ఆతనుమద్యము మద్యవిక్రయముగాపోవద్దని మానివేసిరి. అయిదారురోజులు మద్య విక్రయముగావండున నిక్కేతకు నష్టముకలిగెను. రాజీ ప్రయత్నములు జరుగుచున్నవి.

ఆలేరుపరంబున, రాయిగూడెము నందు చీరలు నేత కు నేయు కొన్నానాలుండుటచేత పద్మశాలీలు మద్యము తాగుటపూర్వముకన్న తగ్గించియున్నారు. ఈడిగవారి పట్టుదల సర్వదా యుండినచో సంఘము వ్యాపారము బాగుపడునుగదా

**హరికథ**

ప్రతిరాత్రి ౫౦. రాత్రినుండి ౧౦ గంటల వరకు ఫారసీబజారులో రామమందిరములో హరికథ జరుగుచున్నది.

**సైకిళ్లసంఖ్య**

ఇప్పుడు హైదరాబాదులోనున్న సైకిళ్లసంఖ్య మొత్తము ౨౭వేల ౧౬౦౭ అని సంస్థలెక్కల వలన తెలియుచున్నది.

నున్నచో, చేయకపోయినను సరే, "రహబరు"గారు హిందూ బాలురెడల మాచిన జాలికి కృతజ్ఞతలు.

ఒక హిందూ సోదరుడు.

## స్మశానవాటిక ఆవరణ నిర్మాణము నిరాకరించిన బల్దియా

### పశు వధశాలల స్థాపన విషయమై చర్చ అపబడుట

### పురపాలకసంఘ సమావేశము

౧౩ వ మెహరునాడు పురపాలక సభ రాజా బహద్దర్ పండిత గిరిరావుగారి అధ్యక్షతతో సమావేశమైనది. ఒక విషయమును అంగీకరింపబడలేదు. చర్చలు జరిగినవి. సమయము చాలలేదని సభ నిలుపబడినది.

**చర్చింపబడిన విషయములు**

1. జహీరాబాదు గూడెములో పశువధశాల కట్టవలెనని నియమించబడినది.

2. అంబరుపేటవద్ద హిందూ స్మశానవాటికకు ఆవరణము ఏర్పరుపవలెనను ప్రస్తావము తరువాత నిరాకరింపబడినది.

3. పురపాలక సంఘ కార్యాలయమునకు పునర్నిర్మాణము; స్థాయి సంఘమునకు పాలనలో కల్పించుటయను మాట ....... నాటువరకు ఆమోదించబడెను.

4. పురపాలక సంఘమునకు మొహరు చేయించవలెను విషయములో నాజము సాహెబ్ మొహరీ ఈ సంవత్సరానికి నిర్ణయము చేయవలెనని తీర్మానము చేయబడెను.

## బాలికలకున్న తెలుగు పాఠశాలకు గ్రంథదానము

ఖమ్మం మెట్టులోని బాలికలపాఠశాల యొక్క ప్రధానోపాధ్యాయినియగు శ్రీమతి కామాక్షమ్మ నరసమ్మగారు బాలికల ఉన్నత పాఠశాలకు ౫౦ సంస్కృత ఆంధ్రగ్రంథములనుదానపూర్వకముగా దయచేసి తమఅభిమానమును జూపియున్నారు. ఇవియన్నియు అమూల్యములైనవి. సంస్కృతభాష నుపయోగకరములైనవి. ఆ గ్రంథాలయ దక్షిణకు కాలేజీలలోను ఉపాధ్యాయినులకు లాభకరములైయున్నవి. శ్రీమతి నరసమ్మగారికి సంస్కృతాంధ్ర భాషలందుగల పాండిత్యమును, వారి ప్రాంతమున వివిధప్రదేశములందు విద్యావ్యాప్తికై చేసినకృషిని ఈగ్రంథదానము చిరస్మరణీయముగా నొనర్చుటకు ప్రత్యేకముగా పాఠశాలయందలి శ్రీమతి నరసమ్మగారి గ్రంథములని వ్రాసియుంచుటకు కోరబడినది.

(విలేఖరి)

## ఆధాలాలు ఉపన్యాసం పరీక్ష

ఈసంవత్సరము ఈపురమునకు రానుంచి ౧౦ ఆ రామయవను మొహకొట్టలో జరుగును. పూర్వము దీనిపేరు పరీక్ష చేసి పరిక్షయాని యుండెను. ఇప్పుడు "ఆధాలాలు ఆబ్లు లబిత" అని క్రొత్త నామకరణము.

## పోలీసుపరీక్ష బహుమానములు

నిక్రిమ్రాబాదులోని విలాయనున్న దీనసమయము కొరకు ఒక బహుమాన వ్యాసమునకు కోరను, ఒక బహుమాన ఉపన్యాసమునకును పోటీ పెట్టుచున్నారు. విషయములు వ్యాసమునకు "మహాత్మ సత్యవ్రతము గూర్చి "మహాత్మ ప్రేమ సందేశము (ప్రేమ)" పరిపూర్ణమును, పరుషులకు ప్రపంచ శాంతి" హైన్యాయ ఉపన్యాసము: "సమానత్వము" కలని లాభము"

ఆకాశమునుండి వరముగా దిగబడిన

# పుంసత్వ ఖర్జూరపుకాయలు

అనేకమంది వివాహితులు వీనినుపయోగించి ప్రాణసౌఖ్యము పొందియున్నారు. ఇవి తినుటవలన స్త్రీలతో సుఖము అనుభవించుటకు శక్తి కలిగించి వీర్యవృద్ధిచేసె స్త్రీపురుషులకు ఆనందము కలిగించును. మూల్యము ౧ ఆణా ధర ౧౦ దినములకు సరిపడును. పోస్టు ఖర్చులేదు. గుణములేకున్న సొమ్మువాపసు.

రాజవైద్య H.M. కమాలుద్దీన్
కార్యాలయము (చిత్తూరుజిల్లా)

## జి. రఘునాథమల్ బ్యాంకర్.

టెలిగ్రాఫ్ —"సాహుకారు"

హైదరాబాదు-దక్కను

G. Raghunathmull, Banker.
Hyderabad-Deccan

స్థాపితము. ౧౯౧౩.

హెడ్ఆఫీసు
చార్మినార్ ఫాటక్
టెలిఫోను. ౧౨౮.

శాఖ
పత్తర్‌గట్టి
టెలిఫోను. ౨౦౭.

కరెంట్ అకౌంట్, సేవింగ్ స్బ్యాంక్, స్పెషల్ సేవింగ్స్ బ్యాంక్, ఫిక్స్‌డ్ డిపాజిట్ మొదలగు ఖాతాలలో మీ డబ్బును ఉంచిన ఎక్కువ వడ్డీ ఇచ్చెదము. ప్రభుత్వ ప్రామిసరీ నోట్లు, ఇతర సెక్యూరిటీలు కొనుటకు, అమ్ముటకు తగిన ఏర్పాటు చేయగలము.

ప్రతిరకం బ్యాంకిగ్ పనులను లాభకరముగా జరుపగలము. నగలు మొదలగునవి వడ్డీకి ఉంచుకొనగలము.